


## వార్డు అధికారులు సమర్థవంతంగా
# విధులు నిర్వర్తించండి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- ఆర్ఐ లు, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్ లతో పన్ను వసూళ్ల పై సమీక్ష

4 లో..

ప్రజాజ్యోతి




ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

వరంగల్

శుక్రవారం 19-09-2025 పేజీలు : 11

# కవిత టార్గెట్ యూత్

వరంగల్ సెప్టెంబర్ 18 :
అవి తెలంగాణ ఉద్యమం జోరుగా సాగుతున్న రోజులు. సాంస్కృతిక ఆయుధంతో కవిత ఉద్యమంలోకి వచ్చారు. నెత్తిన బతుకమ్మను ఎత్తుకొని.. గౌరమ్మను కీర్తిస్తూ.. తెలంగాణ ఉద్యమ ఆవశ్యకతను చాటిచెబుతూ అడుగులు వేశారు. చంటి బిడ్డ తల్లి అయినప్పటికీ ఉద్యమం ముందు వరుసలో నడిచారు. నాడు ఉద్యమం చేస్తున్న రోజులో ఎన్నడూ కూడా యువతను భావోద్వేగానికి గురి కావద్దని చెబుతూ ఉండేవారు కవిత.. చదువులను నిర్లక్ష్యం చేయొద్దని.. ఏనాటికైనా తెలంగాణ వస్తుందని.. తెలంగాణ రాష్ట్రంలోనే సమస్యలు తీరుతాయని స్పష్టంగా చెప్పేవారు.వాస్తవానికి రాజకీయ నాయకులు యువతను తమ స్వార్థం కోసం వాడుకుంటారు. తమ రాజకీయ ప్రాపకం కోసం ఉపయోగించుకుంటారు. కానీ కవిత అలా కాదు. అలాంటి పని కవిత ఎన్నడూ చేయలేదు. అందువల్లే ఆమెను యువత విపరీతంగా ఆరాధిస్తూ ఉంటుంది. ఇటీవల జాగృతి ఆధ్వర్యంలో లీడర్ అనే కార్యక్రమం నిర్వహిస్తే దానికి వేలాదిమందిగా యువత హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో కవిత చెప్పిన మాటలన్నిటినీ శ్రద్ధగా విన్నారు. రాజకీయం మాత్రమే కాదు, నాయకత్వం అంటే ఏమిటో కవిత వివరించిన తీరుకు యువత ఫిదా అయ్యారు. రాజకీయాలు అంటేనే విరక్తి కలుగుతూ.. రాజకీయ నాయకులు అంటేనే హేయమైన భావం విస్తరించిన నేటి రోజుల్లో కవిత మాటలను యువత శ్రద్ధగా వినడం నిజంగా ఆశ్చర్యకరమే. అయితే ఆ మాటల్లో రాజకీయాల్లోకి రావాలని గాని.. ఒకరి మీద పెత్తనం సాగించాలని కానీ కవిత చెప్పలేదు. జస్ట్ సమాజం కోసం ఎంతవరకు అయితే అంతవరకు చేయడమే మనిషి నైజం అని కవిత చెప్పిన మాటలు యువతను తీవ్రంగా ప్రభావితం చేశాయి. అందువల్లే కవిత నేడు తన పూర్వ రాజకీయ క్షేత్రం నుంచి బయటికి వచ్చినప్పటికీ కూడా ఇంతమంది ఆమెను ఆరాధిస్తున్నారు.ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు సంబంధించిన ఫీజుబకాయిలు విపరీతంగా పెరిగిపోయాయి. అటు స్థానిక సమస్య కూడా విద్యార్థులను ఇబ్బంది పెడుతోంది. ఇవే విషయాలను కవితంగా ప్రముఖంగా ప్రస్తావిస్తున్నారు. ప్రభుత్వాన్ని నేరుగా ప్రశ్నిస్తున్నారు.. తన సామాజిక మాధ్యమాల వేదికగానే ప్రభుత్వాన్ని తూర్పారబడుతున్నారు. ముఖ్యంగా ఏపీలో కలిసిన ఆ ఏడు మండలాల ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారో కవిత అనేక సందర్భాల్లో చెప్పారు. ఇటీవల భద్రాచలంలో పర్యటించినప్పుడు కూడా ఆ ఏడు మండలాలను తెలంగాణలో కలపాలని డిమాండ్ చేశారు. అవసరమైతే దానికోసం తాను ఉద్యమం చేస్తానని కూడా ప్రకటించారు.ఇక ఫీజు రీయింబర్స్మెంట్ విషయంలోనూ కవిత తగ్గడం లేదు. తను శాసనమండలి సభ్యురాలుగా ఉన్నప్పుడు.. అనేక పర్యాయాలు విద్యార్థుల ఫీజు కష్టాల గురించి ఆమె మాట్లాడారు. ప్రభుత్వం రాజకీయాలను పక్కనపెట్టి విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని.. ఎందుకంటే విద్యార్థులు చదువులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ఆమె శాసనమండలిలో వ్యాఖ్యానించారు. వాస్తవానికి ఇటీవల కాలంలో విద్యార్థుల సమస్యల గురించి ఈ స్థాయిలో అటు అధికార పక్షంగాని.. ఇటు ప్రతిపక్షం గాని మాట్లాడలేదు. పైగా రాజకీయంగా వాడుకోవడానికి అవకాశం వచ్చినప్పటికీ కూడా కవిత కేవలం విద్యార్థుల భవిష్యత్తు గురించి మాత్రమే మాట్లాడారు. వాస్తవానికి రాజకీయ నాయకులు ఎంత మంది అయినా ఉండవచ్చు. వారి రాజకీయాల కోసం ఏమైనా చేస్తూ ఉండవచ్చు. కానీ ప్రజల బాగు కోసం పనిచేసేవారు కొంతమంది మాత్రమే ఉంటారు. ఆ జాబితాలో కవిత ముందు వరుసలో ఉంటారు.








## క్రిస్టియన్ల అభివృద్ధికి
# ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

8 లో..

### తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్

జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) : క్రిస్టియన్ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్ అన్నారు.

# బైక్ ను ఢీకొన్న ఇసుక లారీ

- త్రుటిలో తప్పిన ప్రాణాపాయం




**వెంకటాపురం,సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ఉన్న ఇసుక క్వారీల కారణంగా అధికంగా రవాణా చేస్తున్న ఇసుక లారీల వల్ల ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది.ఈ మార్గం వెంట ప్రయాణిస్తే ఎప్పుడు ఏం జరుగుతుందో,ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోవడం ఖాయమని ప్రజలు చర్చించుకుంటున్నారు.గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో మోటార్ సైకిల్ పై వెళుతున్న వ్యక్తిని వెనక వస్తున్నా ఇసుక లారీ ఢీకొట్టింది.వాహనదారుడు చాకచక్యంగా తప్పించుకోవడంతో ఎలాంటి అపాయం జరగలేదు.ఈ ప్రమాదంలో బైక్ స్వల్పంగా దెబ్బతిన్నది.లారీ డ్రైవర్ అజాగ్రత్త వల్ల ఈ ప్రమాదం జరిగిందని ప్రత్యక్షంగా చూసిన వాళ్లు తెలిపారు.మండల కేంద్రంలోని ప్రధాన మార్గంలో బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారస్తుల దుకాణాలు ఉండడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది.లారీలు,ఆటోలు, మోటార్ సైకిళ్లు,పాదచారులు నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసే జనాలతో రద్దీగా ఉండే ఈ ప్రాంతం ఇరుకుగా ఉండటం వల్ల వచ్చి, పోయే వాహనాలతో ఈ సమస్య తలెత్తుతుంది.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రధాన మార్గంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకొని ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## నల్లబెల్లి మండలంలో నాటు సారా స్థావరాలపై దాడులు

**నాటు సారా తయారు చేసినా విక్రయించినా కఠిన చర్యలునర్సంపేట ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి.**

**నల్లబెల్లి/ సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో నాటు సారా నియంత్రణలో భాగంగా అధికారుల ప్రత్యేక దాడులు కొనసాగుతున్నాయి. డిప్యూటీ కమిషనర్ అంజన్న రావు ఆదేశాల మేరకు గురువారం నల్లబెల్లి మండలంలోని నందిగామ, రేలకుంట గ్రామాల్లో ఆకస్మిక దాడులు చేపట్టారు.ఈ తనిఖీల్లో ఆరుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేయగా, 45 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. అదనంగా 1900 లీటర్ల చక్కెర పానకాన్ని నిర్వీర్యం చేశారు.దాడుల్లో వరంగల్ రూరల్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మురళీధర్, జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి, వరంగల్ రూరల్ టాస్క్ ఫోర్స్ సీఐ రమేష్ చందర్, ఎన్ఫోర్స్మెంట్ సీఐ నాగయ్య, ఎస్సైలు రమ, శిరీష, స్థానిక పోలీస్ ఎస్ఐ వి.గోవర్ధన్ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు.



# అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**-ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాంకాల యాదగిరి**

**సంగెం,సెప్టెంబర్18(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భవ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాంకాల యాదగిరి అన్నారు.గురువారం రోజున తెలంగాణరాష్ట్రఅంబేద్కర్యువజనసంఘం(1033/77)కరపత్రాల ఆవిష్కరణ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల అధ్యక్షులు మెట్టుపల్లి సునీల్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాకన్వీనర్మాంకాలయాదగిరిహాజరై మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవాన్నిఉమ్మడివరంగల్జిల్లా(వరంగల్,హనుమకొండ,జనగాం,జయశంకర్ భూపాలపల్లి,ములుగు,మహబూబాబాద్)పరిధిలో ఈనెల 21వ తేదీన హనుమకొండలో జరిగే ఆవిర్భావ దినోత్సవానికి ఆయా జిల్లాలోని గ్రామ,మండల,జిల్లా,రాష్ట్ర శాఖ ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని ఆయా శాఖలో అనేక ఉత్తమ సేవలు అందించిన సభ్యులకు సన్మానం,ప్రతిభ పురస్కారాలు ఉంటాయని అన్నారు.ఆయా జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు తగిన సమాచారం అందించాలని,అన్ని గ్రామ శాఖల ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు,మండల శాఖల,జిల్లా శాఖల ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు,నీలిరంగు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం 1033/77 రిజిస్ట్రేషన్ నెంబర్ గల



జెండా ఆవిష్కరణ చేసుకొని,హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మహంకాళి మొగిలి,మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు మెట్టుపల్లి కొమురయ్య,మాజీ సర్పంచ్ గుండేటి బాబు,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్ సంగెం మండల అడహక్ కమిటీ చైర్మన్ మెట్టుపల్లి షడ్రక్,జిల్లా సంయుక్త కార్యదర్శులు బొజ్జ సురేష్,గుండేటి లవకుమార్,కుల పెద్దలు గుండేటి రవి,గుండేటి రాజు,నాయకులు పులి సాంబయ్య,ఆగపో రామకృష్ణ,రాజు,ప్రభాకర్,స్వామి,భారత్,శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయికి ఎంపికైన మోడల్ స్కూల్ అమీనాబాద్ విద్యార్థిని విద్యార్థులు

**అభినందించిన ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం**

**చెన్నారావుపేట సెప్టెంబర్ 18 ( ప్రజాజ్యోతి):** చెన్నరావుపేట, నెక్కొండ మండలాలకు సంబంధించిన జోన్ స్థాయి క్రీడా పోటీలను స్థానిక సిద్ధార్థ పాఠశాలలో నిర్వహించడం జరిగింది ఇందులో మోడల్ స్కూల్ చెందిన విద్యార్థిని విద్యార్థులు అండర్ 14 బాలుర విభాగంలో మొదటి స్థానంలోనూ అండర్ 17 బాలికల విభాగంలో ద్వితీయ స్థానంలోనూ నిలవడం జరిగింది. అదేవిధంగా జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థినిలు కబడ్డీలో వైశాలి, రాజేశ్వరి, ఆశ్రిత ఖో ఖో విభాగంలో స్వాతి, ఉష వాలీబాల్ విభాగంలో మౌనిక, విద్యార్థులు కబడ్డీలో జ్ఞానేశ్వర్ వాలీబాల్ లో గణేష్ మరియు జీవన్ ఖో ఖో విభాగంలో చరణ్, గణేష్ మరియు జీవన్ అండర్ 14 విభాగంలో బాలురు ఖో ఖో సిద్దూ మరియు విష్ణువర్ధన్ బాలికల విభాగంలో రవిత్రయని, కబడ్డీలో మేఘన అండర్ 14




బాయ్స్ కబడ్డీలో సిద్దు మరియు విష్ణు ఎంపిక కావడం జరిగింది ఎంపిక అయిన విద్యార్థిని విద్యార్థులను అందరినీ అభినందిస్తూ ప్రిన్సిపాల్ చిట్ట జ్యోతి మరియు ఉపాధ్యాయ బృందం అంతా ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# లింగగిరిలో బిఆర్ఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న ఆధ్వర్యంలో నూతన కమిటీ**



**చెన్నారావుపేట సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో నూతన గ్రామ కమిటీ స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం లింగగిరి గ్రామంలో నూతన కమిటీ ఎన్నికల నియామకంఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న మాట్లాడుతూ మండలంలో రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేసే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు.అనంతరం లింగగిరి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా మెడబోయిన కుమార్.వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు విష్ణు ప్రధాన కార్యదర్శులు అనుముల అశోక్ ఉపాధ్యక్షులు రాకం వేణు అధికార ప్రతినిధి పరకాల రాజన్న కార్యదర్శి జంగలి శ్రీకాంత్ప్రచారా కార్యదర్శి కనుకుల అనిల్ సహాయ కార్యదర్శి సప్పడి శ్యామ్ కోశాధికారి నాంపల్లి శ్రీనివాస్.కార్యవర్గ సభ్యులు మాదరపు నరసన్న.గట్టు శ్రీను. కనుకుల శ్రీను. దాసరి అశోక్.వన్నెల సతీష్.కాగితోజు వీరన్నలింగగిరి యూత్ అధ్యక్షులు –ఎడంపాక నవీన్ (చక్రి)నియామకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కా అశోక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండవీటి ప్రదీప్ కుమార్. సొసైటీ డైరెక్టర్ జున్నతుల మహేందర్ రెడ్డి. విజయరామరాజు. మండల ప్రధాన కార్యదర్శి మాదారపు శ్రీనివాస్. మండల నాయకులు ములకల సాంబయ్య. మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్.యూత్ కార్యదర్శి రామ్ పటేల్.. నాయకులు కార్యకర్తలు. మండల నాయకులు. ముఖ్య కార్యకర్తలు. గ్రామ కమిటీ నాయకులు. కుల సంఘ నాయకులు. ముఖ్య నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ పై తప్పుడు వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ నేత

- బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ - ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో భారీ ర్యాలి
- రైతులతో రాస్తారోకో నిర్వహించిన ఆదివాసీ నాయకులు - కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం
- కలెక్టర్ చిత్ర పటానికి పాలాభిషేకం



**వెంకటాపురం,సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా,వెంకటాపురం మండలం బహుళ జాతి మొక్కజొన్న విత్తన కంపెనీల చేత మోసపోయి నష్టపోయిన రైతులకు ఐదు కోట్ల రూపాయలు నష్టపరిహారం ఇప్పిస్తే కలెక్టర్ ని పింక్ బుక్ లో పెడతావా అని కేటీఆర్ పైన ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసారు.ఏజెన్సీ ఆదివాసీ రైతులకు,ప్రజలకు న్యాయంచేసే అధికారులపైన ఇలాంటి దుర్మార్గపు పనులకు ఒడి కడతారా..అధికారం పోయినా మార్పు రాలేదా అని విమర్శించారు.కలెక్టర్ పైన అనుషిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కల్వకుంట్ల కేటిఆర్,గొడవర్తి నర్సింహా మూర్తికి వ్యతిరేకంగా గురువారం ఆదివాసీ నవనిర్మాణసేన ఆధ్వర్యంలో రైతులు,ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించి,గంట సేపు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.రాజకీయ విమర్శలు అధికార ప్రతిపక్ష పార్టీల పైన చేసుకోండి మాకేం ఇబ్బంది లేదన్నారు.కానీ కలెక్టర్ దివాకర టి.ఎస్ లాంటి అధికారుల పైన కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని సూచించారు.ప్రజలు అధికారం ఇస్తే అధికారుల పైన కక్ష కట్టడం దిక్కుమాలిన చర్య అన్నారు.బహుళ జాతి విత్తనోత్పత్తి కంపెనీలను అడ్డు పెట్టుకొని ఏజెన్సీ రైతులను ఆర్ధికంగా దోపిడి చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించి రైతుల ఆత్మహత్యలకు కారణం అయిన దళారీ మాటలు మీకు కన్నీళ్లు తెప్పించాయా..కంపెనీల మోసాలకు గురై ఆత్మహత్యలకు పాల్పడ్డ ఆదివాసీ రైతుల విషయంలో మీకు ఎందుకు కన్నీళ్లు రాలేదని కేటిఆర్ ను నిలదీశారు.ప్రజల పక్షాన నిజాయితీ గా పని చేసిన ములుగు జిల్లా కలెక్టర్ పై ఇలాంటి దుర్మార్గమైన వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన హితువు పలికారు.ఆదివాసీ గూడెల్లో పాఠశాలలు,వైద్య సదుపాయం లేకపోతె కంటైనర్ పాఠశాలలు,కంటైనర్ హెల్త్ సెంటర్స్ ఏర్పాటు చేసి విద్యా,వైద్య సదుపాయాలు అందిస్తున్న కలెక్టర్ ని ఏదైనా చేయాలనీ చుస్తే ప్రజలు మరోసారి స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్తారని అన్నారు.అధికారంలో ఉన్నప్పుడు ఆదివాసీల పైన దమన కాండ కొనసాగించిన బిఆర్ఎస్ పార్టీ..అధికారం పోయినా ఆదివాసీల పైన అక్కసు పోలేదని అన్నారు.ఆదివాసీల పక్షాన పని చేసిన కలెక్టర్లు బి.డి శర్మ,ఎస్ఆర్ శంకరణ్,విపి గౌతమ్,ప్రవీణ్ ప్రకాష్,గిరిధర్ ,యోగితా రానా,దివ్య దేవరాజన్ లను ప్రజలు గుండెల్లో పెట్టి చూసుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేసారు.ములుగు జిల్లా కలెక్టర్ గా వచ్చిన దివాకరా టి.ఎస్ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తున్నారని తెలిపారు.యావదాస్తిని పార్టీకి దారదత్తం చేస్తానని అంటున్న ఆర్గనైజర్ మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం కింద ఇస్తే బాగుంటుందని అన్నారు. 1/70 చట్టం వలస గిరిజనేతరులకు ఏజెన్సీలో ఎటువంటి హక్కు ఇవ్వలేదని,వలస గిరిజనేతరులకు ఏజెన్సీలో ఆస్తిహక్కు రద్దు అయిందని,ఆస్తిహక్కు రద్దు అయినప్పుడు కోట్ల రూపాయల ఆస్తులు ఎక్కడివని ప్రశ్నించారు.ఎల్.టి.ఆర్ చట్టాన్ని ఉల్లాంఘించి వందల ఎకరాల భూములు కబ్జా చేసి బిఆర్ఎస్ కు దార దత్తం చేస్తే ఆదివాసీలు ఊరుకోరని హెచ్చరించారు.రైతులకు న్యాయం జరగడానికి కలెక్టర్ తో పాటు వ్యవసాయ మంత్రి తుమ్మల,రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి,రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి,జిల్లా మంత్రి సీతక్క అని రైతులు తెలిపారు.కలెక్టర్ చిత్ర పటానికి రైతులు,మహిళలు పాలాభిషేకం చేసారు.కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం చేసారు.కేటిఆర్ డౌన్,డౌన్ అంటూ నినాదాలు చేసారు.కేటిఆర్,గుడవర్తి నర్సింహా మూర్తి రైతులకు,కలెక్టర్ కు బహిరంగ క్షమాపణలు చెప్పాలని,గొడవర్తిని తక్షణమే పార్టీ నుండి బహిస్కరించాలని డిమాండ్ చేసారు.ఆయన యావదాస్తీ పైన సమగ్ర విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్,మండల అధ్యక్షులు ముర్రం రాజేష్,వాజేడు మండల అధ్యక్షులు మోడెం నాగరాజు,వాసం నారాయణ,ఇసుక సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు ముర్రం రామలక్ష్మి,నాయకులు పద్మ,చిలకమ్మా,సుశీల,అపర్ణ,కాక రాజు,ఇర్ప బాబు రైతులు,ఆదివాసీ ఇసుక సహకార సంఘాల మహిళలు,ప్రజలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యతోనే ఉత్తమ భవిష్యత్
## జిల్లా ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్



**లింగాల గణపురం, సెప్టెంబర్, 18 (ప్రజాజ్యోతి):-** మండలం లోని మాడల్ స్కూల్ ను ఇంచార్జ్ కలెక్టర్,పింకేష్ కుమార్ లైబ్రరీ ని సందర్శించి బుక్స్ ను పరిశీలించారు. ఏ విధమైన పుస్తకాలు ఇష్టం అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైబ్రరీ లోని పుస్తకాలు సెలవుల్లో పిల్లలకు ఇచ్చి, సెలవుల తరువాత బుక్స్ మళ్లీ చదివించాలని సూచించారు.అటల్ టింకరింగ్ లాబ్ ను ను సందర్శించి ఇన్నోవాటివ్ ఆక్టివేటీస్ ని పరిశీలించి, 8 ఉత్తమ ఇన్నోవే షన్స్ వీడియోలను తయారు చేసి పంపవలసింది గా ఆదేశించారు.ఇంటర్మీడియట్కెమిస్ట్రీప్రాక్టీకల్స్పరిశీలించారు.ఉపాధ్యాయు లు %బాజ%,ఇంటర్ స్టూడెంట్స్ ను దత్తత తీసుకుని100% రిజల్ట్స్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఏడి సత్యమూర్తి, ఏ ఎం ఓ శ్రీనివాస్, గౌసియా బేగం, లింగాల గణపురం మండలం ఎంపీడీవో రఘురామకృష్ణ మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికి తీయరా
## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్

**భూపాలపల్లిజిల్లాస్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):** జయశంకర్



భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గత రెండు రోజులుగా జరుగుతున్న క్రీడల గురించి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న పాఠశాలల క్రీడా ఆవరణంలో జరిగిన మండల స్థాయి విద్యార్థుల క్రీడా పోటీలు(స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్-యస్.జీ.ఎఫ్) గొప్పగా నిర్వహించినప్పటికీ క్రీడా నైపుణ్యం కలిగిన విద్యార్థినీ విద్యార్థులను ఆడించడంలోనూ మరియు వారి క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడంలోనూ వ్యాయామ ఉపాధ్యాయులు ఆసక్తి చూపకుండా గతంలో పాఠశాలలో చదివిన యువకుల చేత క్రీడా పోటీలను నిర్వహించడం మరియు పేరుకే క్రీడలు అనే విధంగా ఆడిస్తూ మండలంలోని ఉన్న కొన్ని పాఠశాలలు వివిధ విభాగాల్లో గెలుపొందినట్లుగా పేర్లు రాసుకోవడం మరియు ప్రైవేటు పాఠశాలల నుండి చందాలు వసూలు చేసి వాళ్ళ మెప్పు కోసమే గెలుపులు అన్నట్టుగా ఆటలాడించినట్లుగా ఈ రెండు రోజుల క్రీడా పోటీలను చూస్తే అర్థమవుతుందనీ ఇది సరైన పద్ధతి కాదని నైపుణ్యమైన క్రీడాకారులను గుర్తించి వారిని వెలికి తీయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఐల చంద్రమ్మ మృతదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ పోరెడ్డి మల్లారెడ్డి



**లింగాల గణపురం, సెప్టెంబర్, 18 (ప్రజాజ్యోతి):-** మండలం చీటూరు గ్రామ మాజీ సర్పంచ్ ఐల మల్లేశం తల్లి ఐల చంద్రమ్మ మరణించగా ఆమె పార్థివా దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు నాకీర్త మల్లయ్య,ఐల ఐలయ్య,జీడికల్ దేవస్థాన ఛైర్మెన్ ఎలా మూర్తి , తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సేన ప్రధాన కార్యదర్శి నేలపోగుల మాజీ ఎంపీటీసీ గుగ్గిల నర్సయ్య,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మబ్బు కుమార్, పసుల కృష్ణ, కుందారం మాజీ ఎంపీటీసీ రజిత ఉపేందర్ గౌడ్, గండి దశరథ, వేమల్ల సందీప్ రెడ్డి,కేమిడి నరసింహులు, నోముల యాదయ్య, యూత్ నాయకులు కానుగంటి సందీప్, సమ్మయ్య, కనకరాజు , వతల సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అక్కరాజుపల్లి గ్రామంలో స్వచ్ఛత హి సేవ లో భాగంగా శ్రమదానం

**తరిగొప్పుల సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి :** అక్కరాజుపల్లి గ్రామంలో స్వచ్ఛత హి సేవ లో భాగంగా ఎంపీడీఓ రవీందర్ కార్యదర్శి రత్న ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో శుభ్రత కార్యక్రమం చేపట్టారు.కార్యక్రమంలో హెచ్ ఏం సరిత కాంగ్రెస్ గ్రామ శాఖ జొన్నగోని నర్సింహిములు గోరంతల వీరన్న, బైరి నరేష్, పలుచని రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు**

**- సేవాపక్షం కార్యక్రమాలలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహణ**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా 15 రోజులు పాటు జరుగుతున్న సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 35వ డివిజన్ శివనగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మండల ప్రధాన కార్యదర్శి వైట్ల గణేష్ ఆధ్వర్యంలో స్వచ్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా 15 రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానికులను కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, సేవ పక్షం జిల్లా కన్వీనర్ కనుకుంట్ల రంజిత్, కో కన్వీనర్ కర్నే రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, మండల అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, సేవ పక్షం మండల కన్వీనర్ సాగరిక, బండి సుజాత, జిల్లా నాయకులు సిద్ధం నరేష్, అంకాల జనార్ధన్, బిజెపి నాయకులు సూర శ్రీనివాస్, పిట్టల వెంకన్న, నవీన్, కోమాకుల నాగరాజు, రాజు, కోట సతీష్, చందరాజు, సురేష్, శ్రీకాంత్, ఆదిత్య చిన్న,మధు మరియు తదితర నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

# గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాల (వరంగల్ తూర్పు)లో గురువారం ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుక నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డా.వి రాధిక మాట్లాడుతూ విద్యార్థులకి జెఏఎం, కల్పన, డిజిటల్ లిటరసీ, పీజీ కోర్సుల్లో శిక్షణ, సెల్ఫ్ హెల్ప్ ఎంప్లాయ్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఇంకా అనేక రంగాల్లో శిక్షణ కల్పిస్తున్నామనీ, భవిష్యత్తు కార్యాచరణలు తెలియజేస్తూ వారి సర్వతో ముఖాభివృద్ధికై కళాశాల అధ్యాపకులు మరియు తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. కావున ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నతమైన భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు. అనంతరం డిగ్రి పూర్తిచేసి పీజీ కొరకు సెంట్రల్ యూనివర్సిటీలో స్థానం సంపాదించిన విద్యార్థులను సత్కరించారు. వైస్ ప్రిన్సిపల్ డా. స్రవంతి మాట్లాడుతూ విద్యార్థుల సత్ప్రవర్తన, సమయపాలన పాటించాలని, మిమ్మల్ని ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులంతా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని అన్నారు. తరువాత విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా, “మిస్ ఫ్రెషర్స్ వరంగల్ ఈస్ట్ కాలేజీ” అందాల పోటీలు నిర్వహించుకున్నారు. ఈ వేడుకలో భాగంగా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ ,తృతీయ సంవత్సరం విద్యార్థులు స్వాగతం పలుకుతూ స్నేహపూరితమైన వాతావరణం కల్పిస్తూ, అన్ని రంగాల్లో మనమందరం ముందు ఉండాలని, తల్లిదండ్రులకు గురుకులకు డిగ్రీ కళాశాలలకు మంచి పేరు తీసుకు వస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సరిపడా యూరియా నిల్వలు రైతులకు ఇబ్బంది కలగద్దు : ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** రైతులకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘాన్ని గురువారం ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భౌతిక నిల్వలతో పాటు స్టాక్ రిజిస్టర్, రైతు వారి సేల్ రిజిస్టర్ ను ఇంచార్జ్ కలెక్టర్ పరిశీలించారు. క్రౌడ్ కాకుండా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సక్రమంగా యూరియా పంపిణీ చేయాలన్నారు. ఇప్పటివరకు బచ్చన్నపేట మండలంలోని తొమ్మిది కేంద్రాల ద్వారా, సబ్ సెంటర్ల ద్వారా రైతులందరికీ యూరియా సరఫరా చేయడం జరుగుతుందని, బచ్చన్నపేట మండలంనకు ఇప్పటివరకు వివిధ డీలర్ల ద్వారా 848 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా జరిగిందన్నారు. ఈ సెప్టెంబర్ మాసానికి బచ్చన్నపేట మండలానికి 270 మెట్రిక్ టన్నుల యూరియా అవసరానికి గాను ఇప్పటివరకు 198 మెట్రిక్ టన్నుల యూరియా అయ్యిందన్నారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీన్, ఇందిరమ్మ ఇళ్ల గురించి సంబంధిత అధికారులతో సమీక్షించి వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డీపీవో స్వరూప, మండల వ్యవసాయ అధికారి, ఏఈఓ లు పాల్గొన్నారు.

# స్వచ్ఛతయే మన నినాదం ఆరోగ్యమే అన్నింటికన్నా ప్రధానం

**ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్**



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 2వ తారీఖు వరకి నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవ -2025 పక్షోత్సవాలలో భాగంగా గురువారం బచ్చన్నపేట మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ బచ్చన్నపేట ప్రధాన కూడలిలో విద్యార్థులు, మహిళా సంఘ సభ్యుల, గ్రామ ప్రజలచేత మానవహారం, ర్యాలీ, స్వచ్ఛ ప్రతిజ్ఞ నిర్వహించి జిల్లా పరిషత్ హైస్కూల్లో సుమారు 600 మంది తో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛతయే మన నినాదం - ఆరోగ్యమే అన్నింటికన్నా ప్రధానం అని అన్నారు. అందుకు ప్రతీ ఒక్కరూ స్వచ్ఛత పాటించాలని , పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో స్వచ్ఛత పై నిర్వహించిన రంగోళి, చిత్రలేఖనం పోటీలను తిలకించి విజేతలకి బహుమతులని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డీపీవో స్వరూప, డి సి - ఎస్బిఎం కర్ణాకర్, ఎంపీడీఓ, ఎంపీవో మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అధికారులు సమర్ధవంతంగా విధులు నిర్వర్తించండి

**- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**- ఆర్ఐ లు, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్ లతో పన్ను వసూళ్ల పై సమీక్ష**




**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):**ఇటీవల వార్డు అధికారులుగా బాధ్యతలు చేపట్టిన అధికారులు సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో పన్ను వసూళ్లపై ఆర్ఐ లు, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్ లతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల 27 మంది వార్డు అధికారులు రిలీవ్ కావడంతో కొత్తగా 27 మందిని వార్డు అధికారులుగా విధుల్లోకి తీసుకోవడం జరిగిందని అన్నారు. సంబంధిత వార్డులో వార్డు అధికారి పాత్ర అత్యంత ప్రధానం అని 2022 లో సిడిఎంఏ జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం వార్డు అధికారులు కేవలం పన్ను వసూళ్లకే పరిమితం కాదని, శానిటేషన్, పెన్షన్, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన అంశాలతో వారికి కేటాయించిన వార్డులో అన్ని అంశాల్లో పట్టు సాధించాలని కమిషనర్ అన్నారు. పన్ను వసూళ్లలో అనుకున్న తీరుగా పురోగతి లేదని ఆర్ఐలు, బిల్ కలెక్టర్ లు, వార్డు అధికారులు సమన్వయంతో పని చేసి పన్ను వసూళ్లలో పురోగతి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, పన్నుల అధికారి రామకృష్ణ, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, ఆర్ఓ లు శ్రీనివాస్, షహజాది బేగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలలో మంచినీరు విద్యుత్తు మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ధికారులుపరిశీలించిసదుపాయాలని కల్పించాలని అన్నారు.అవసరమైన చోట ప్రతిపాదనలు పంపిస్తే నిధులు మంజూరు సులభతరం అవుతుందని విద్యా వ్యవస్థలు మెరుగుపరచడమే ప్రథమ ధ్యేయమని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదన కలెక్టర్ విజయలక్ష్మి, డిఇఓ రాజేందర్, మహిళా సంక్షేమ అధికారి మల్లేశ్వరి, డి ఆర్ డి ఓ బాలకృష్ణ, డిపిఓ శ్రీలత, గిరిజన సంక్షేమ ఈఈ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మల్లూరు దేవస్థానంకు లిఫ్ట్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామంలో ఉన్న ప్రఖ్యాతి గాంచిన మల్లూరు శ్రీ హేమా చల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లిఫ్ట్ (వంతెన)ను ఏర్పరచాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో గురువారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకరను కలిసి వినతిపత్రం అందించారు. ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామంలో ఉన్న ప్రఖ్యాతి గాంచిన మల్లూరు శ్రీ హేమా చల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఎత్తైనప్రాంతంలో ఉన్నందున గుడి ప్రాంగణం లోకి వెళ్లేందుకు ఎత్తైన మెట్లు గుట్టలుగా ఉన్నాయి. ఆ విధంగా ఉండటంవల్ల భక్తులు ముఖ్యంగా వికలాంగులు,వృద్ధులు ఎక్కకుండా ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ యొక్క దేవస్థానమునకు లిఫ్ట్ (వంతెన)ను ఏర్పరచాలని గురువారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకరను వారికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్



పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షుడు లింగాల రమణా రెడ్డి,పిఏసిఎస్ సొసైటీచైర్మన్ ఎర్రబెల్లి గోపాల్ రావు,మాజీ పిఏసిఎస్ చైర్మన్ వేల్పూరు సత్యనారాయణరావు, ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దం భద్రయ్య, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ముదుతనపెల్లి మోహన్ తదితరులు ఉన్నారు.

# కొండూరు గ్రామంలో విద్యుత్ అధికారులు, రైతుల పొలం బాట

**-వ్యవసాయ రైతులకు భద్రతపై అవగాహన-డి ఈ టి ఇంచార్జ్ డి ఈ ఆనందం**

**రాయపర్తి సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం రాయపర్తి సెక్షన్ లోని కొండూర్ గ్రామంలో పొలం బాట కార్యక్రమం గురువారం నిర్వహించినారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి ఈ టి ఇంచార్జి డి.ఈ. ఆనందం వర్ధన్నపేట ఏ డి ఈ నటరాజ్ ఏ.ఈ రవళి పాల్గొన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ రైతులతో భద్రత గురించి వివరించారు ఎస్ ఎస్ 34 యొక్క డీ టీ ఆర్ లో ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాల్లో సరి చేయడం జరిగింది .ఏది చేయడానికైనా మా యొక్క సిబ్బందికి తెలియపరచి ప్రమాదాల నుండి కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారులు మరియు ఎస్ ఎల్ ఐ బి రాజయ్య ఏ ఎల్ ఎం రవీందర్, ప్రభాకర్ ,రవి సారయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రధాన మార్గంపైనే ఇసుక లారీల నిలుపుదల

- **అవస్థలు పడుతున్న ప్రయాణికులు**
- **సమస్య పరిష్కరించాలంటూ రహదారిపై సిపిఎం శ్రేణుల బైఠాయింపు**
- **గ్యానం వాసు.సిపిఎం మండల కార్యదర్శి**



**వెంకటాపురం,సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) :**
వెంకటాపురం-చర్ల ప్రధాన రహదారిపై ఇసుక లారీలను నిలపకూడదని,సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ప్రధాన రహదారిపై పార్టీ శ్రేణులు బైఠాయించి ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ..గత మూడు నెలలుగా ఇసుక లారీల వల్ల రోడ్లు పూర్తిగా ధ్వంసమై,ఆర్టీసీ బస్సులు రాకపోకలు లేక ఒకవైపు ప్రయాణికులు,విద్యార్థులు,ఉద్యోగులు నానా అవస్థలు పడుతుంటే,ధ్వంసమైన రోడ్లపై ఇసుక లారీలను నిలిపి ఇసుక కాంట్రాక్టర్లు తమ ఇష్టారాజ్యంగా రోడ్లపైనే ఇసుక లారీలను లోడింగ్ చేస్తున్నారని ఆరోపించారు.దీంతో మునిగే నక్కపై తాటి పండు పడినట్లుగా ఉందని అన్నారు.అసలే రోడ్లు బాగా లేక ఆర్టీసీ బస్సులు పూర్తిస్థాయిలో నడపడం లేదని,రోడ్లపై ఇసుక లారీలను లోడింగ్ చేయడం వల్ల ప్రతి రోజూ ట్రాఫిక్సమస్యలతో ప్రయాణికులు,విద్యార్థులు,ఉద్యోగులు,తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఇసుక లారీల వల్ల 30 కిలోమీటర్ల ప్రయాణం మూడు నుండి నాలుగు గంటలు పడుతుందని ఆరోపించారు.ప్రజలు రోజువారి పనుల నిమిత్తం తమ గమ్యస్థానాన్ని చేరుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై గతంలో ఏటూరు నాగారం ఏఎస్పీ వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ దృష్టికి సమస్య తీవ్రతను పార్టీ తీసుకువెళ్లిందన్నారు.సంఘటన స్థలానికి చేరుకున్న వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్ టిఎస్ఎండిసి పిఓతో మాట్లాడారు.ఈ సమస్య పరిష్కారానికి నేడు పోలీస్ స్టేషన్లో ఇసుక కాంట్రాక్టర్లు టిఎస్ఎఫ్ డిసిపిఓ పార్టీ ప్రతినిధులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కుమ్మరి శ్రీను,కట్ల నరసింహాచారి,కోగిల మాణిక్యం,గొంది రమణయ్య,కోగిల ముతేష్,సంజీవ,కుర్సం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నమ్మదగిన సమాచారం మేరకు గంజాయి పట్టివేత



**రఘునాథపల్లి సెప్టెంబర్ 18( ప్రజాజ్యోతి)ః**
రఘునాథపల్లి మండల కేంద్రంలో గురువారం మధ్యాహ్నం పోలీసులు గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని అరెస్టు చేశారు... పోలీసుల కాదనం ప్రకారం ఒడిస్సా ప్రాంతానికి చెందిన కన్హాయ్ కుసలియా తండ్రి పేరు జోగేంద్ర అనే వ్యక్తి ప్రస్తుతం హైదరాబాదులో గచ్చిబౌలి ప్రాంతంలో ఉంటూ బార్ అండ్ రెస్టారెంట్ లో పని చేస్తూ గంజాయి బిజినెస్ చేస్తున్నాడు ఈ నేపథ్యంలోనే నాలుగు కిలోల గంజాయి తీసుకొని ట్రైన్ లో వెళ్తుండగా సిఆర్పిఎఫ్ పోలీసులు తనిఖీ చేస్తున్నట్లు అతనికి సమాచారం రావడంతో రఘునాథపల్లి లో దిగాడు. పోలీసులకు అందిన సమాచారం మేరకు రఘునాథపల్లి హై స్కూల్ వద్ద అతన్ని తనిఖీ చేసి అతని వద్ద ఉన్న నాలుగు కిలోల గంజాయిని సాధినం చేసుకొని దాని విలువ రెండు లక్షల ఏడు వేల రూపాయలు అరెస్టు చేసినట్లు ఎస్ ఐ డి నరేష్ యాదవ్ ఎఫ్ఐఆర్ నమోదు చేయగా రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్ కు పంపారు .కార్యక్రమలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను విమర్శించే స్థాయి
# బిఆర్ఎస్ నేతకు లేదు

- **తప్పుడు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ నాయకులు**
- **బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్**



వెంకటాపురం సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) :ఇటీవల హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, భద్రాచలం నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ములుగు జిల్లా కలెక్టర్ పై ఆ పార్టీ నేత గొడవర్తి నరసింహమూర్తి చేసిన తప్పుడు వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు.గురువారం వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ..గిరిజన రైతులకు పంట నష్టపరిహారం ఇప్పించిన ములుగు జిల్లా కలెక్టర్ ను విమర్శించే స్థాయి గొడవర్తి నరసింహమూర్తికి లేదని అన్నారు.సింజంట కంపెనీ మొక్కజొన్న నకిలీ విత్తనాలతో 900 మంది రైతులను నష్టపరిచి కంపెనీ నుండి వచ్చిన కోట్ల రూపాయల పరిహారాన్ని స్వహ చేయడాన్ని రైతాంగం మర్చిపోలేదన్నారు. నకిలీ విత్తనాల వల్ల పంట దిగుబడి రాక ఆదివాసి రైతులు ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు.బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని నరసింహమూర్తి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు.ప్రజా ప్రభుత్వం నియమ నిబంధనలను అధికార కార్యక్రమాలలో పాటిస్తూ..కొన్ని మొక్కజొన్న విత్తన కంపెనీలు గిరిజన రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని మోసాలకు పాల్పడితే అటువంటి విత్తన కంపెనీల నుండి నిబంధనల మేరకు రైతులకు నష్టం పరిహారం ఇప్పించారని అన్నారు.జిల్లా ప్రజలకు మంచి పాలన అందించాలనే అంకిత భావం కలిగిన జిల్లా కలెక్టర్ పై అవాకులు,చవాకులు పేలిన బిఆర్ఎస్ నాయకుని గత చరిత్ర ఏమిటో అందరికీ తెలుసని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు,మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు,విక్రాంత్, యువ నాయకులు బాలసాని వేణు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జైపూర్ మునిసిపల్ కార్పొరేషన్‌ను సందర్శించిన నగర మేయర్, కార్పొరేటర్లు, అధికారుల బృందం

- జైపూర్ అభివృద్ధి కార్యక్రమాలను దృశ్య మాధ్యమం ద్వారా వివరణ
- గ్రేటర్ లో చేపట్టిన శానిటేషన్ విధానాలను వివరించిన నగర మేయర్
- నగర మేయర్, కార్పొరేటర్, అధికారులకు సత్కారం

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):**
గ్రేటర్ వరంగల్ బల్దియా పాలక వర్గం స్టడీ టూర్ లో భాగంగా గ్రేటర్ మేయర్, కార్పొరేటర్, అధికారుల బృందం బుధవారం రాజస్థాన్ లోని జైపూర్ నగరానికి చేరుకుంది. ఈ సందర్భంగా జైపూర్ మున్సిపల్ కార్పొరేషన్ ను క్షేత్ర స్థాయిలో సందర్శించిన నేపద్యంలో జైపూర్ మేయర్ డా.సౌమ్య గుజార్ అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ లు, అధికారులకు జైపూర్ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్వచ్ఛతపై వారు అమలు చేస్తున్న విధానాలను వివరించారు. జైపూర్ మునిసిపల్ కార్పొరేషన్ స్వచ్ఛతా లో 16 వ ర్యాంక్ సాధించడంతో పాటు స్వచ్ఛతాహి సేవలో మొదటి ర్యాంకు సాధించడం వారు నిర్వహిస్తున్న ఎఫ్ఎస్ టిపి తో పాటు, సుమారు వెయ్యి టన్నుల సామర్థ్యంతో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ నిర్వహిస్తు దాని నుండి 12 మెగా వాట్ ల విద్యుత్ ను ఉత్పత్తి చేయడం,ఆర్ ఎఫ్ డి కి సంబంధించిన ప్లాంట్, సివరేజి ట్రీట్మెంట్ ప్లాంట్, ప్లాస్టిక్ రీసైక్లింగ్ ప్లాంట్ లు నిర్వహించడం, 100 శాతం గృహాల నుండి తడి పొడి చెత్త ను వేరుగా సేకరణ జరపడం, ట్రాన్స్ ఫర్ స్టేషన్ లను నిర్వహించడం జరుగుతుందని ఇది పింక్ సిటీ మాత్రమే కాకుండా ప్లాంట్ సిటీ గా రూపుదిద్దుకుంటుందని, ప్రజల భాగస్వామ్యంతో పాటు ప్రజా ప్రతినిధుల సహకారం అడ్మినిస్ట్రేషన్ బాగుందని, నగరంలో గోడల మీద నగరం యొక్క ప్రాశస్త్యాన్ని తెలియజేసేలా పెయింటింగ్స్ వేయడం జరిగిందని, వాటి ద్వారా నగరం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవచ్చునని పేర్కొన్నారు. భవిష్యత్తులో మెరుగైన ర్యాంక్ సాధించేలా కృషి చేస్తామని ప్రధానికి వాగ్దానం చేయడం జరిగిందని ఆ దిశగా తమ ప్రయత్నాలు కొనసాగుతాయని, ప్రతి స్వచ్ఛ ఆటోకు జైపూర్ అభివృద్ధికి సంబంధించిన పాటను (ఆడియో) ను ప్రదర్శిస్తూ వారిలో ప్రేరణను కలిగిస్తూ చెత్త సేకరణను కొనసాగుతూ తడి పొడి చెత్తను వేరుగా అందించేలా ప్రోత్సహిస్తు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలుపగా ఈ సందర్భంగా మన నగరానికి చెందిన కార్పొరేటర్లు, అధికారులు



లేవనెత్తిన పలు అనుమానాలకు (సమస్యలకు) అక్కడి అధికారులు సమాధానాలిచ్చారు. ఈ సందర్భంగా వరంగల్ నగర మేయర్ మాట్లాడుతూ జైపూర్ నగర మునిసిపాలిటీ కి వరంగల్ మున్సిపాలిటీ కి సారూప్యత ఉందని రెండు నగరాలు హెరిటేజ్ నగరాలుగా, యునెస్కో నుండి గుర్తింపు పొందాయని వరంగల్ నగరం స్వచ్ఛతలో దూసుకుపోతోందని ఇటీవల ప్రకటించిన స్వచ్ఛతా ర్యాంక్ లో 22 వ ర్యాంక్ దక్కించుకుందని ప్రజల్లో స్వచ్ఛతా పట్ల చైతన్యం తీసుకురావడానికి అనేక రకాల అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, నగరంలో త్వరలో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్, బయో కంపోస్ట్ ప్లాంట్, సి బి జీ ప్లాంట్ ,బయో మిథనైజేషన్ ప్లాంట్ లు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగరంపై ప్రత్యేక దృష్టి సారించి నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు రూ.4100 కోట్లు కేటాయించారని అట్టి పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. జైపూర్ నగరానికి వరంగల్ నగరానికి సారూప్యత ఉందని జైపూర్ కు చెందిన మేయర్ కార్పొరేటర్లు అధికారులు వరంగల్ నగరాన్ని సందర్శించాలని జైపూర్ మేయర్ డా.సౌమ్య గుజార్ ను కోరగా అందుకు వారు సమ్మతిని తెలిపినట్లు మేయర్ తెలిపారు. అనంతరం జైపూర్ మేయర్ అధికారులు నగర మేయర్ తో పాటు కార్పొరేటర్ లు అధికారులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను ప్రధానం చేశారు.

# పల్లెటూరు వంటలతో జనగామలో కొత్త హోటల్



**జనగామ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) :**
పల్లెటూరు వంటలతో జనగామలో నూతన హోటల్ ప్రారంభమైంది. జిల్లా కేంద్రంలో సూర్యాపేట రోడ్, కలెక్టర్ ఆఫీస్ సమీపంలో మన విందు హోటల్ ను గురువారం జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని హోటల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగం నర్సింహా రెడ్డి మాట్లాడుతూ జనగామ అభివృద్ధి చెందుతున్న పట్టణం. ఇక్కడ కొత్త హోటల్ ప్రారంభం కావడం ఆనందకరమని అన్నారు. ప్రజలకు రుచికరమైన భోజనం, శుభ్రమైన వాతావరణం, మంచి సౌకర్యాలు అందించే కేంద్రంగా ఈ హోటల్ నిలవాలని ఆకాంక్షించారు. యజమానులు విజయవంతంగా ముందుకు సాగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి గౌడ్, రాష్ట్ర ఓబీసీ సేల్ కార్యదర్శి పరిధుల యాదయ్య గౌడ్, జనగామ పట్టణ అధ్యక్షుడు చెంచరపు బుచ్చిరెడ్డి, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతికుమార్, నర్మెట్ట మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మినారాయణ, జనగామ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి గొలుసుల దుర్గేష్, నర్నెట్ట మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి బాలచందర్ గౌడ్, నర్మేట యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షుడు బుర్ర నరేష్ గౌడ్, జనగామ యూత్ కాంగ్రేస్ అధ్యక్షుడు మారబోయిన ప్రకాష్, అలీంపూర్ మాజీ ఎంపీటీసీ మంచుత్, మచ్చ ప్రవీణ్, కళ్యాణం సమ్మయ్య, జడల రమేష్ గౌడ్, కొంపెల్లి అంబేద్కర్, కాసు చంద్రయ్య, గొల్లపల్లి నిఖిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లింగాల మరియు కనపర్తి గ్రామ పంచాయతీలను అకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ యల్. విజయలక్ష్మి



**రేగొండ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 18:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యల్. విజయలక్ష్మి లింగాల మరియు కనపర్తి గ్రామ పంచాయతీలను అకస్మిక తనిఖీ చేయడం జరిగి నది.ఇందులో ఇందిరమ్మ ఇండ్ల పనుల యొక్క పురోగతి,త్వరలో ప్రారంభం కానున్న బతుకమ్మ ఉత్సవాలలో వీధి దీపాల ఏర్పాట్లు మరియు పారీశుద్య నిర్వహణ పై తగు ఆదేశాలు జారీ చేయడం జరిగినది. అలాగే జూనియర్ పంచాయతీ కార్యదర్శి ల యొక్క పనితీరు మూల్యాంకనం పై రికార్డులను పరిశీలించడం జరిగినది.ఈ కార్యక్రమములో మండల పంచాయతీ అధికారి జి. రాంప్రసాద్ రావు మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.వేంకటేశ్వర రావు,పలువురు గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగినది.

# సామాజిక ఉద్యమంగా సాగుతున్న వనమహోత్సవం

- జిల్లాల వారీగా టార్గెట్లపై ప్రిన్స్ పల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ రివ్యూ
- మొక్కలు నాటి ఆ ప్రాంతాలకు జియో టాగింగు పూర్తి
- 18.03 కోట్ల మొక్కలు టార్గెట్ పెట్టుకోగా 13.84 కోట్ల మొక్కలు ప్లాంటేషన్ పూర్తి
- రివ్యూలో పాల్గొన్న పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, అన్ని విభాగాల హెచ్ఓడీలు

**వరంగల్, సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఆదేశాల మేరకు 2025-సంవత్సర వన మహోత్సవం కార్యక్రమాన్ని సామాజిక ఉద్యమంగా సాగుతుంది. జిల్లాలు, డిపార్టుమెంటుల వారీగా మొక్కలు నాటడంపై గురువారం తెలంగాణ సచివాలయం, ఫారెస్టు మినిస్టర్ ఛాంబర్‌లో ఉన్నతాధికారులు రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని అటవీ, పర్యావరణ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ నిర్వహించగా, అన్ని విభాగ అధికారులు పాల్గొన్నారు. ఇప్పటివరకు మొక్కలు నాటిన ప్రాంతాలకు జీయో టాగింగు పూర్తనట్టు గుర్తించారు. ఈ సంవత్సరం 18.03 కోట్ల మొక్కలు టార్గెట్ పెట్టుకోగా 13.84 కోట్ల మొక్కలు ప్లాంటేషన్ పూర్తి చేసినట్టు వివరించారు. 77 శాతం టార్గెట్ పూర్తి చేసినట్టు స్పష్టం చేశారు. అయితే, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని మరింత విస్తరింప చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది మొక్కలు పెంచే కార్యక్రమాన్ని వన మహోత్సవం పేరిట చేపడుతున్న విషయం తెలిసిందే. అటవీ అధికారులు సిద్ధం చేసిన పీపీటీనీ ప్రిన్స్ పల్ సెక్రటరీ, పీసీసీఎఫ్ వీక్షించారు. సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని డిపార్టుమెంట్లలో ఈ మొక్కలు నాటుతున్నప్పుడు ఎదరవుతున్న ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టి వచ్చింది. అయితే, గత ఏడాది అనుభవాల ఆధారంగా మరింత పక్కాగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు వన మహోత్సవం కింద పకడ్బందీ కార్యచరణ రూపొందించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో.... అన్ని మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీల్లో పెద్దఎత్తున మొక్కలు నాటేందుకు సన్నద్ధం అవ్వాలని ఆదేశించారు. ఈ సారి 100 శాతం మనం పెట్టుకున్న టార్గెట్ రీచ్ కావాలని మంత్రి సురేఖ ఆదేశించిన విషయాన్ని అధికారులు గుర్తు చేశారు.



# వీధి కుక్కల వీరంగం..

## దిన దిన ప్రాణగండం

- నెలల వ్యవధిలోని పదిమంది గ్రామస్తులు కుక్క కాటుకు బలి
- అధికారులు స్పందించాలని గ్రామస్తుల డిమాండ్



**పర్వతగిరి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో కుక్కల బెడద మితిమీరి పోతుంది. గడచిన రెండు నెలలుగా వీధుల్లో వేటాడుతున్న కుక్కలు ఇప్పటి వరకు కనీసం పదిమందిని కరిచి గాయపర్చాయి. కుక్క కాటుకు గురైన వారిలో గ్రామానికి చెందిన బైరి బేబీ లత, జుట్టుకొండ సిరి, వెలిశాల వీరస్వామి, మూడెం అక్షిత్, పంతంగి నరసమ్మ, ఒక రైతుకు చెందిన బర్రెను సైతం కరిచింది. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ఎవరూ సురక్షితంగా లేరు. రాత్రివేళలైతే వీధిలోకి వెళ్లడానికే గ్రామస్తులు భయపడుతున్నారు. కుక్కల దాడుల కారణంగా పలువురు స్థానికులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ముఖ్యంగా స్కూల్‌కి వెళ్తున్న పిల్లలకు తీవ్ర భయం ఏర్పడింది. గ్రామంలో ఎలాంటి జంతు నియంత్రణ చర్యలు లేకపోవడంతో సమస్య మరింత పెరుగుతోంది. గ్రామస్థులు పలుమార్లు పంచాయితీ అధికారులను సంప్రదించినప్పటికీ, ఇప్పటి వరకు సరైన చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రోజూ కుక్కల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం. పిల్లలు స్కూల్‌కి వెళ్లాలంటే కూడా భయపడుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి కుక్కలను పట్టివేసి గ్రామాన్ని కాపాడాలి అని గ్రామస్థులు కోరుతున్నారు. స్థానిక ప్రభుత్వ యంత్రాంగం దీనిపై స్పందించి, వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని విలాసాగర్ మానేరు నది నుండి ఏటువంటి అనుమతి లేకుండా సరైన వాహన ధ్రువీకరణ పత్రాలు లేకుండా అక్రమంగా భూపాలపల్లికి తరలిస్తున్న 4 ఇసుక ట్రాక్టర్లను బయ్యారం క్రాస్ వద్ద పట్టుకొనీ వారికి సహకరించిన 8 ట్రాక్టర్ డ్రోజర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## రాష్ట్రపతి నివాసాన్ని సందర్శించిన గబ్బెట విద్యార్థులు



**రఘునాథపల్లి, సెప్టెంబర్ 18 ( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండలం గబ్బెట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురువారం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించారు. విజ్ఞాన సముపార్జనలో భాగంగా ఎంతో చారిత్రాత్మకమైన రాష్ట్రపతి నిలయాన్ని అణువణువు తిలకించడంలో విద్యార్థులు అత్యంత ఆసక్తిని కనబరిచారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న అభివృద్ధి సముపార్జనతో పాటు విద్యార్థులకు చారిత్రాత్మకమైన, భౌగోళికమైన అంశాల పట్ల అవగాహన ఎంతో అవసరమని ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునంద తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం శివకుమార్, ఉమాదేవి, జయ, సి ఆర్ పి జ్యోతి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రేణుక, మహిళా సంఘం వివో రుక్సానా, నాలుగో తరగతి ఉద్యోగి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కలెక్టర్ పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**- తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు**



**వాజేడు, సెప్టెంబర్ 18, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాను అభివృద్ధి దిశగా నడిపిస్తున్న కలెక్టర్ దివాకర టిఎస్ పై బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సింజంట మొక్కజొన్న కంపెనీ ఏజెంట్ గూడవర్తి నరసింహమూర్తి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని దీనిని వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు లు గురువారం మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి అన్నారు. మొక్కజొన్న ఏజెంట్ గా ఉండి ఏజెన్సీ ప్రాంత రైతులకు నకిలీ మొక్కజొన్న విత్తనాలు ఇచ్చి తీవ్ర నష్టానికి గురి చేస్తే రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మంత్రి సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర నిలబడి ఐదు మండలాలలోని 671 మంది రైతులకు న్యాయం చేసినందుకు కక్షగట్టి ములుగు జిల్లా కలెక్టర్ పై బిఆర్ఎస్ నాయకుడు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని, రైతుల పక్షాన నిలబడి రైతులకు న్యాయం జరిగేంత వరకు విశ్రమించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం, ములుగు జిల్లా కలెక్టర్ మొక్కజొన్న కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి రైతులకు నష్టపరిహారం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇప్పించారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సమావేశంలో గూడవర్తి నరసింహమూర్తి మాట్లాడుతూ తనకున్న యావదు ఆస్తి అమ్ముకోనైన బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తానని, పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ములుగు జిల్లా కలెక్టర్ పై కక్ష సాధింపు చర్యలు చేపట్టాలని ఆయన పేరును డైరీలో రెడ్ అక్షరాలతో మన పార్టీ రాసుకోవాలని వ్యాఖ్యానించడం సరైన పద్ధతి కాదని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇకనైనా మొక్కజొన్న కంపెనీ ప్రతినిధులు ఇలాంటి ఏజెంట్లను పెట్టుకుని రైతులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదని, ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి మొక్కజొన్న వ్యవసాయం కొనసాగించాలి తప్ప నకిలీ విత్తనాలు సరఫరా చేసి ఏజెంట్లకు వత్తాసు పలికితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు దాట్ల వాసు, సొసైటీ ఉపాధ్యక్షుడు వత్సవాయి జగన్నాథరాజు, నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుముల సంజీవ, చెన్నం ఎల్లయ్య, చెన్నం రామ్మూర్తి, కాళీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ విద్యార్థులకు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన

**– యువత దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలి-సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**- రాయపర్తి ఎస్సై ముత్యం రాజేందర్**




**రాయపర్తి సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల /కళాశాలలో గురు వారం జాగృతి పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్, ఆదేశాల మేరకు రాయపర్తి ఎస్సై ముత్యం రాజేందర్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడంజరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్ లైన్ బెట్టింగ్ గేమ్స్ కు దూరంగ వుండాలని, అమ్మాయిలు సోషల్ మీడియాకి దూరంగ వుండాలని, సైబర్ మోసాల బారిన పడవద్దని, అలాగే చదువుపై శ్రద్ధ పెట్టాలని మరియు రోడ్డు ప్రమాదాలు, డయల్100,షీ టీమ్స్, ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు,హ్యూమన్ ట్రాఫికింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్,గురించి వివరిస్తు తల్లితండ్రులు చెప్పిన మాట వినాలని, సైబర్ మోసాలకు గురైతే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి ఫోన్ చేయాలని కోరారు. పలు సామాజిక అంశాలపై పోలీస్ జాగృతి కళా బృందం వారు ఆలపించిన పాటలు ప్రతి విద్యార్థులను ఆలోచింప చేసాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సరిత , వైస్ ప్రిన్సిపాల్ లీలా, అధ్యాపక బృందం,కానిస్టేబుల్ ఆఫీసర్స్,కళా బృందం ఇంచార్జి ఉమెన్, ఏ ఎస్ ఐ నాగమణి ,సభ్యులు, హెడ్కానిస్టేబుల్స్, విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పీసీ పూల్ సింగ్,హైస్కూల్ మరియు కాలేజ్ స్టూడెంట్స్ ఇతరులు, మొత్తం 500 మంది పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల ఆకస్మిక దాడి

**పదకొండు మంది పేకాట రాయుళ్ళు అరెస్ట్**

**29410/రూపాయలు నగదు, 8 టూ వీలర్ లు స్వాధీనం**

**ప్రజాజ్యోతి-మొగుళ్ళపల్లి (సెప్టెంబర్ 18):** మండలంలోని పర్లపల్లి గ్రామ శివారులోని నిర్మానుష్యమైన ప్రాంతంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై నమ్మదగిన సమా చారం మేరకు పోలీసులు గురువారం ఆకస్మికంగా దాడి చేసి పేకాట ఆడుతున్న పదకొండు జూదరులని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 29410/- రూపాయల నగదు,8 టూ వీలర్ లు , పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

బూజునూర్ గ్రామం ఇల్లంతకుంట మండ లానికి చెందిన ఎద్ల మల్లారెడ్డి, సరిగొమ్ముల ఓదెలు, సీతంపేట గ్రామం, ఇల్లంతకుంట మండలానికి చెందిన పెద్దోజు రమేష్, చిలక శ్రీనివాస్, చిలుక శ్రీను, మక్కపెల్లి శేఖర్, పాక తిరుపతి, గుండ్ల లక్ష్మయ్య, పిట్టల రమేష్, పిట్టల రాజేష్, పిట్టల రమేష్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# అందని ద్రాక్షలా ఆర్టీసీ సేవలు

**ఆర్టీసీ సమస్యను మాజీ ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లిన గ్రామస్తులు**

**సొంత ఖర్చుతో రోడ్డు మరమత్తులు చేపిస్తా - మాజీ ఎంపీపీ**

**ఆర్టీసీ సేవలు పునర్ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటా - మాజీ ఎంపీపీ**



**పలిమెల సెప్టెంబరు 18 (ప్రజా జ్యోతి):** పలిమెల మండలంలోని దమ్మూరు గ్రామపంచాయతీ ప్రజలకు ఆర్టీసీ సేవలు అందని ద్రాక్ష లాగ మారింది. మండలంలోని బూరుగూడెం మరియు దమ్మూర్ గ్రామాలకు ఆర్టీసీ సేవలు లేక ప్రయాణికుల ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం నుండి దమ్మూరు కు ఆర్టీసీ సేవలు నిలిచిపోగా మూడు రోజుల క్రితం వర్షం కొట్టడంతో బూరుగూడెం కి కూడా ఆర్టీసీ సేవలు నిలిచిపోయాయి. దీనిపై ఆర్టీసీ అధికారులను గ్రామస్థులు అడుగగా బూరుగూడెం గ్రామం ప్రారంభంలో రోడ్డు గుంతలు ఉండడం వల్ల బస్సు వెళ్లడం లేదని, దమ్మూరు గ్రామం కి రోడ్డు పై గుంతలు పెద్దవి గా ఉండటం సరిగ్గా రోడ్డు లేదని వర్షాకాలం లో బస్సు దిగపడే ప్రమాదం ఉందనీ తెలిపారని సమాచారం. దీనితో బూరుగూడెం, దమ్మూర్ గ్రామస్తులు అందరు కలిసి ఆర్టీసీ సేవల సమస్యను మాజీ ఎంపీపీ కురుసం బుచ్చక్క దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి సొంత ఖర్చుతో బూరుగూడెం రోడ్డు మరమ్మత్తులు చేపించి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి ఆర్టీసీ సేవలు పునర్ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని బూరుగూడెం గ్రామస్తులకు అభయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి రామ్మోహన్, బూరుగూడెం, దమ్మూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బొమ్మకూర్ లోఘనంగా "స్వచ్ఛతా హీ సేవ 2025"

ప్రజా జ్యోతి న్యూస్//నర్మెటఃజనగాం జిల్లా నర్మెట్ట మండలం బొమ్మకూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవ %-% 2025 కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వచ్ఛతా హీ సేవ-2025 ప్లకార్డులతో ర్యాలీ, మానవహారం, ప్రదర్శించి ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. అదనంగా శ్రమదానం చేసి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. అలాగే విద్యార్థుల మధ్య చిత్రలేఖన పోటీలు నిర్వహించబడ్డాయి."శుభ్రతను కాపాడితే రోగాలు దూరంగా ఉంటాయి. విద్యార్థులు చిన్నప్పటి నుంచే స్వచ్ఛత అలవాటు చేసుకుంటే సమాజం మొత్తం ఆరోగ్యవంతంగా, అందంగా ఉంటుందని. ఈ స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అని ప్రధానోపాధ్యాయులు మెరుగు రామరాజు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజాత పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణవేణి రాజ్‌కిరణ్, ఆరోగ్యమేరి, కారోబార్ మంజా నాయక్ పారిశుద్ధ్య సిబ్బంది యాదయ్య, వెంకట, సిద్దయ్య, చిలకమ్మలకు పాఠశాల తరపున సన్మానం చేశారు.





# క్రిస్టియన్ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్**




**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** క్రిస్టియన్ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో క్రిస్టియన్ ప్రజల సమస్యలపై జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్ కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)బెన్ షాలోమ్ లతో కలిసి రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్ పోస్టర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేద క్రిస్టియన్ సోదరులకు అందే విధంగా ప్రతి ఆదివారం చర్చ్ లలో తెలియజెప్పాలని సూచించారు. సంఘాలలో విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. 4 అంశాలపై సమగ్రంగా చర్చించి పాస్టర్స్ కోరిన విధంగా ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టి ముందుగా ప్రతి నియోజకవర్గంలో శ్మశాన వాటిక, కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. చర్చ్ నిర్మాణాలకు అనుమతులు, కులధ్రువీకరణ పత్రాల మంజూరు కు ప్రభుత్వ నిబంధనల మేరకు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలో క్రిస్టియన్ లు జాయింట్ యాక్షన్ కమిటీ గా ఏర్పడి తమ పరిధిలోని క్రిస్టియన్ ప్రజల సమస్యల పరిష్కారం కొరకు విజ్ఞాపన పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు ఇవ్వాలన్నారు. తనకు వాట్సాప్ ద్వారా పంపించాలన్నారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో జనాభా లెక్కల ప్రకారం సుమారు 6వేలు క్రిస్టియన్స్ ఉన్నారన్నారు. జనగామ, స్టేషన్ ఘన్పూర్, పాలకుర్తి నియోజక వర్గాలలో బరియల్ గ్రౌండ్ కు చర్యలు తీసుకుంటామని, మున్సిపాలిటీలలో కమ్యూనిటీ హాల్స్ కేటాయించామని వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల మంజూరులో లక్ష్యాలను క్రిస్టియన్ లు సాధించాలన్నారు. చర్చ్ అనుమతుల కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ బి.విక్రమ్ కుమార్, జిల్లా లోని చర్చ్ ల పాస్టర్స్ పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ వేడుకలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్కలకు ఆహ్వానం

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపీసీసీ ఉప అధ్యక్షులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి**





**రాయపర్తి సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతిః** అమెరికా కాలిఫోర్నియాలో వేటా ఆధ్వర్యంలో నిర్వహించనున్న బతుకమ్మ వేడుకలకు మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డినీ, అనసూయ సీతక్కకు ఆహ్వానం. అమెరికా కాలిఫోర్నియాలో వుమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ (%ఔజూూ%) ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గృహనిర్మాణ, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను వేడుకలకు హాజరు కావాలని ప్రత్యేక ఆహ్వానం అందజేశారు. ఈ ఆహ్వానాన్ని వుమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగను విదేశాల్లోనూ ఘనంగా నిర్వహించడం తెలుగు సాంస్కృతిక వైభవానికి నిదర్శనం. కాలిఫోర్నియాలో వేటా ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలు అంతర్జాతీయ వేదికపై తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రదర్శిస్తున్నాయి అని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ మహిళా శక్తిని ప్రతిబింబిస్తుంది. అమెరికాలో నివసిస్తున్న తెలుగు ప్రజలు ఈ వేడుకల ద్వారా తమ స్వదేశాన్ని గుర్తు చేసుకుంటారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క ఈ వేడుకలకు హాజరుకావడం వేటా సభ్యులకు గౌరవంగా భావిస్తారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అమెరికాలోని తెలుగు సంఘాలు, ప్రవాస భారతీయులు విశేషంగా ఎదురుచూస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# పాఠశాలవిద్యార్థులకు బాలికల అక్రమ రవాణా పై అవగాహన





**రాయపర్తి సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతిః** వరంగల్‌జిల్లారాయపర్తి మండలంలోని ఉకల్ ఉన్నత పాఠశాలలో బాలికల అక్రమ రవాణా పై అవగాహన కార్యక్ర మంను గురువారం నిర్వహించ డమైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు , మండల విద్యాధికారి వెన్నంపల్లి శ్రీనివాస్ ,కొత్తూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి. వితోభ హాజరైనారు, సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు సంకూరి రాజు విద్యార్థులకు బాలల అక్రమ రవాణా, బాలల పై లైంగిక దాడి , సైబర్ మోసాలు విషయాలపై అవగాహన కల్పించారు , ఈ కార్యక్రమంలో అరుణ, శిరీష,అనిత, సంధ్య, స్వర్ణలత, రాజేశ్వరి, విజయ, యాకయ్య, కట్ట శ్రీనివాస్, రామ్మూర్తి, సి. ఆర్. పి.రాజు పాల్గొన్నారు.

# లింగమ్మ మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు..

**- మండల కార్యదర్శి కావాటి యాదగిరి**



**రఘునాథపల్లి, సెప్టెంబర్ 18 ( ప్రజాజ్యోతి)** రఘునాథపల్లి మండలంలోని బానాజీ పేట గ్రామంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకురాలు ఉడుగుల లింగమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె మరణవార్త తెలుసుకున్న సిపిఐ పార్టీ మండల కమిటీ బాద్యులంతా కలిసి గురువారం గ్రామానికి చేరుకొని లింగమ్మ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు.లింగమ్మ మృతి పట్ల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి సంతాపాన్ని వ్యక్తం చేసారు.,ఆమె మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని అయన అన్నారు. పరామర్శించిన వారిలో సిపిఐ పార్టీ గ్రామ కార్యదర్శి ముప్పిడి ఎల్లయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేశం,ఉడుగుల జయమ్మ,శాడ ఎల్లయ్య,కందుకూరి శోభన్ బాబు,గొరిగే శ్రీశైలం,ఉడుగుల నరసయ్య,నాగయ్య,శీను పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జేఎస్ఆర్



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోత) :** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన బీజేపీ నాయకుడు లక్కిరెడ్డి మల్లారెడ్డి సోదరుడు లక్కిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులను బీజేపీ సీనియర్ నేత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి గురువారం పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పరామర్శించారు. వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్ గౌడ్, రాజు, రాంచంద్రరెడ్డి, ఐలయ్య, భద్రయ్య, మండల మహేందర్, వంశీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విద్యార్థులు రైతులతో అనుసంధానం

**మూడు నెలల పరిశోధన ఫలితం - పిఆర్ఏలో గ్రామ వనరుల ఆవిష్కరణ**




**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 18 ( ప్రజా జ్యోతి):** మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామంలో ఎస్.ఆర్. యూనివర్శిటీ వ్యవసాయ కళాశాల విద్యార్థులు పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ కార్యక్రమం నిర్వహించారు. గత మూడు నెలలుగా గ్రామంలోనే నివసిస్తూ గ్రామ వనరులు, పంటలు, పశుసంవర్ధక స్థితి, సమస్యలు, భూస్వామ్య పరిమాణం వంటి అంశాలను అధ్యయనం చేసి మాప్స్, చార్ట్స్, గ్రాఫ్స్ రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల డీన్ డా. జి. భూపాల్ రాజ్ మాట్లాడుతూ, పిఆర్ఏ గ్రామ సమస్యలను అర్థం చేసుకొని అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకోవడానికి కీలకం" అన్నారు. ఆర్ఏడబ్ల్యుఈ ఇంచార్జి డా. శ్రీకర్ రెడ్డి మాట్లాడుతూ, "విద్యార్థులు రైతులతో అనుసంధానమై పిఆర్ఏలో సమగ్ర వివరాలు చూపారు. ఇవి భవిష్యత్తు మార్పులకు దారితీస్తాయి" అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కూడా విద్యార్థుల కృషిని అభినందించారు.

# 960 ప్రాణాలు కాపాడిన ముల్కనూరు అంబులెన్స్ సేవలు

**అపత్కాలంలో అండగా నిలుస్తున్న 108, 102 సేవలు-ముల్కనూరులో 108 సేవలతో వైద్య సహాయం**




**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 18 వ (ప్రజా జ్యోతి):** మండలంలోని ముల్కనూర్ పీహెచ్సీ పరిధిలో 108, 102 అంబులెన్స్ సేవలు అత్యుత్తమంగా కొనసాగుతున్నాయని జిల్లా మేనేజర్ మంద శ్రీనివాస్ వెల్లడించారు. గురువారం ఆయన అంబులెన్స్‌లలో అత్యవసర వైద్య పరికరాలు, మందులు, రికార్డులను పరిశీలించారు. జనవరి నుండి ఆగస్టు వరకు 108 సేవల ద్వారా 960 మంది ప్రాణాలను రక్షించగలిగామని ఆయన తెలిపారు. ఈ సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న 10 మంది సిబ్బందిని అభినందించారు. వర్షా కాలంలో వ్యాధులు విస్తరించే సందర్భంలో 108 సేవలను సకాలంలో వినియోగించు కోవాలని ప్రజలకు సూచించారు. ఫోన్ రాగానే 30 సెకన్లలో బయలుదేరి అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. అలాగే 102 అంబులెన్స్ సేవలు గర్భిణీ స్త్రీలకు గర్భధారణ నుండి డెలివరీ వరకు ప్రతి నెలా హాస్పిటల్ చెకప్ కోసం ఉచిత రవాణా సదుపాయం కల్పిస్తాయని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీ అయ్యే స్త్రీలు చంటి పాపతో సహా తెలంగాణ రాష్ట్రంలోని ఏ జిల్లాకు అయినా ఉచితంగా ఇంటి వరకు చేర్చబడతారని వివరించారు. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ప్రమాదాలను తెచ్చుకోవద్దని జిల్లా మేనేజర్ మంద శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి మేకల రవి, పైలట్ కృష్ణంరాజు, సుధాకర్ పాల్గొన్నారు.

# మైలారం పాఠశాలలో క్షుద్ర పూజల కలకలం

**భయభ్రాంతులకు గురవుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు**

**రాయపర్తి సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లాలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజలు కలకలం సృష్టించాయి. రాయపర్తి మండలం మైలారం ప్రభుత్వ పాఠశాలలో గుర్తుతెలియని వ్యక్తులు గురువారం క్షుద్ర పూజలు నిర్వహించారు. నిన్న అర్ధరాత్రి పాఠశాల తరగతి గది ముందు ఒళ్ళు గగుర్పాటుకు గురి చేసే విధంగా పసుపు, కుంకుమ, నిమ్మకాయలతో పూజలు నిర్వహించారు. ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు అక్కడి సన్నివేశాలు చూసి ఒక్కసారిగా తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఉపాధ్యాయుల ఫిర్యాదుతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. క్షుద్ర పూజలు చేశారని పాఠశాల వర్గాలు చెబుతుంటే మరికొందరు ఇది ఆకతాయిల పని అంటూ చెప్పుకొస్తున్నారు. విద్యాబుద్ధులు నేర్పే పాఠశాలలో ఇలాంటి వికృత పనులకు వోడిగట్టిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పోలీసులను కోరారు.



# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**ఆత్మకూరు, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలో బిఆర్ఎస్ అధ్యక్షులు శిరంశెట్టి సుమన్ తండ్రి నరసింహరాములు కొద్దిరోజుల క్రితం మృతిచెందగా నేడు వారి కుటుంబ సభ్యులను చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పక్కా సమాచారంతో పేకాట రాయుల్ల అరెస్ట్

**గూడెప్పాడు లో పేకాట స్థావరం పై దాడులు**





**ఆత్మకూరు, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**పక్కా సమాచారంతో పేకాట శిబిరం పై ఆత్మకూరు పోలీసులు దాడులు నిర్వహించారు. నమ్మదగిన సమాచారం మేరకు ఆత్మకూరు మండలం గూడెప్పాడు గ్రామానికి చెందిన ఎండి జానీ పాషా ఇంటి దాబా పైన మూడు ముక్కల పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు ఎస్ఐలు పి సతీష్, ఎం తిరుపతి, కానిస్టేబుల్స్ రవీందర్, క్రాంతి, కార్తీక్ రెడ్డి, హెూంగార్డ్ నరేష్ వీరంతా ఎండి జానీ పాషా ఇంటిని చుట్టుముట్టి పైకి వెళ్ళగా అక్కడ ఆరుగురు వ్యక్తులు పేకాట మూడు ముక్కల ఆట ఆడుచు పట్టుబడ్డారు. అందులో ఉన్న ఒక వ్యక్తి పారిపోయాడు. అట్టి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొనగా వారి పేర్లు ఎండి జానీ పాషా, గొట్టుముక్కల రవి , వెంపటి శ్రీకాంత్, కందికట్ల అశోక్, దూలం రవీందర్, ఎండి అత్తర్ భాష లను అదుపులో తీసుకొని వారి వద్ద నుండి 4500 నగదు, నాలుగు ఫోన్లు, 52 పేక ముక్కలు సీజ్ చేసి వారిని అదుపులోకి తీసుకొని అట్టి వీరి పై సెక్షన్ 3 అండ్ 4 కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తూ.. పరారీలో ఉన్న గొట్టుముక్కల సందీప్ కొరకు గాలింపు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# హాస్టల్ బియ్యం అక్రమ రవాణా





పరకాల, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి): విద్యార్థులకు అందాల్సిన బియ్యాన్ని హాస్టల్ వార్డెన్ పక్కదారి పట్టిస్తున్న సంఘటన పరకాలలో కనపడుతుంది. సుమారు 12 క్వింటాల బియ్యం పట్టుబడటం జరిగింది. పరకాల బిసి హాస్టల్ కు సంబంధించిన సన్న బియ్యాన్ని హాస్టల్ వార్డెన్ అందె రవి పట్టణంలోని ఓ ప్రైవేట్ వ్యక్తికి అమ్మడానికి తరలిస్తుండగా బిసి కాలనీ వద్ద వాహనాన్ని ఆపి పరిశీలించి అందులో హాస్టల్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు తెలుసుకుని స్థానిక పోలీసులతో పాటు తహసీల్దార్ కు సమాచారం అందించడం జరిగింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు, రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహించి కేసు నమోదు చేయనున్నట్లు వెల్లడించారు.


## అంబేద్కర్ యువజన సంఘం 49 వ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేద్దాం

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



భీమదేవరపల్లి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49 వ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ పిలుపునిచ్చారు. ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద కరపత్రాన్ని ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ఆలోచన విధానం భారత ప్రజలకే కాక ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలిచిందని అన్నారు. దళిత రత్న, ప్రజారత్న కే.శే. బొమ్మల కట్టయ్య 1977లో ప్రారంభించిన అంబేద్కర్ యువజన సంఘం అప్పటినుంచి సమాజ మార్పుకు కృషి చేస్తోందని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు మహనీయుల ఆశయాలను కొనసాగించాలని, సమాజంలో జరుగుతున్న కులహింస, దళితులపై దాడులు, మహిళలపై అన్యాయాలను ఎదుర్కొనేందుకు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 21 న హనుమకొండ అంబేద్కర్ భవన్ నుండి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, మాడుగుల అశోక్, ఎల్పూరి ప్రేమ్ రాజ్, కామెర లక్ష్మణ్, సాతూరి చంద్రమౌళి, అంబాల చక్రపాణి, కొమ్ముల రవి, మ్యాక స్వామి, వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## డిప్యూటీ సీఎంకు ప్రగతి నివేదికను అందించిన కుడా చైర్మన్ ఇనగాల.



హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి): ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కుడా చైర్మన్‌గా తన భాధ్యతలను విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సంవత్సర కాలంలో చేపట్టిన ప్రగతి నివేదిక రిపోర్ట్ ను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కే. ఆర్. నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలకు పుస్తక రూపంలో అందించారు.

# వల్భాపూర్ పాఠశాలలో గ్రంథాలయం, ప్రయోగశాల ప్రారంభం

**విశ్రాంత ఉపాధ్యాయులు తాడూరి రమేష్ విరాళంతో గ్రంథాలయం**

**సత్యనారాయణ గ్రానైట్స్ సహకారంతో ప్రయోగశాల**

**గ్రంథాలయం, ప్రయోగశాల దాతలకు ఘన సత్కారం**

**చినిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో**

**ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి**



ఎల్కతుర్తి సెప్టెంబర్ 18 ( ప్రజా జ్యోతి) ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి వాసంతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు తాడూరి రమేష్ అందించిన 50 వేల రూపాయల విరాళంతో నిర్మించిన గ్రంథాలయంను, సత్యనారాయణ గ్రానైట్స్ అందించిన 50 వేల రూపాయల విరాళంతో ఏర్పాటు చేసిన ప్రయోగశాలను దాతల సమక్షంలో ఆమె ప్రారంభించారు. ప్రసంగిస్తూ శ్రీమతి వాసంతి గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో కూడిన గ్రంథాలయం ఉండాలని, ప్రతీ తరగతికి ప్రత్యేకంగా గ్రంథాలయ పీరియడ్ కేటాయించాలని సూచించారు. విద్యార్థులు చిన్న కథల పుస్తకాలు, శతక పద్యాలతో ప్రారంభించి క్రమంగా ఉన్నత స్థాయి పుస్తకాల వరకు చదవడం అలవాటు చేసుకోవాలని ప్రోత్సహించారు. చినిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో అనే కందుకూరి వీరేశలింగం పంతులు సూక్తిని ఉటంకిస్తూ విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని కోరారు. పుస్తకాలే నిజమైన మిత్రులు, అవి జ్ఞానదాహాన్ని తీర్చడమే కాకుండా విద్యార్థిని మంచి నడవడిక కలిగిన మేధావిగా మార్చుతాయని వివరించారు. ప్రయోగశాల ప్రాముఖ్యతను వివరించిన ఆమె విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో అభివృద్ధి చెందడానికి ప్రయోగశాలలు కీలకమని పేర్కొన్నారు. భౌతిక, రసాయన, జీవ శాస్త్రాలను ప్రయోగ పూర్వకంగా బోధిస్తే అవగాహన సులభమవుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు విధిగా పాఠ్య ప్రణాళికలో ఇచ్చిన ప్రయోగాలు, కృత్యాలను చేయించాలని సూచించారు. పాఠశాల ప్రయోగశాలలు భవిష్యత్ శాస్త్రవేత్తల కర్మాగారాలు అని అభివర్ణించారు. ఈ సందర్భంగా దాతలు తాడూరి రమేష్ , సత్యనారాయణ గ్రానైట్స్ భాగస్వామి భూమయ్య ని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దుర్గాభవాని, పాఠశాల చైర్మన్ నీరజ, గ్రామ మాజీ సర్పంచులు రత్నాకర్, ప్రతాప్, రామారావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటస్వామి, వెంకట సుహాసిని, పద్మలత, కళ్యాణి, రమాదేవి, ప్రేమ్ ప్రసాద్ రావు, అఖిలతో పాటు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్ర మహోత్సవాలకు ఆహ్వానం

**ఆహ్వానించిన కార్యనిర్వహణ అధికారి రామల సునీత, ఆలయ అర్చకులు భద్రకాళి శేషు.**





హన్మకొండ 18 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి). శ్రీ భద్రకాళీ దేవస్థానంలో ఈనెల 22వ తారీకు నుండి పది రోజులపాటు అత్యంత వైభవోపేతంగా నిర్వహింపబడు శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్ర మహోత్సవాలకు విచ్చేయవలసిందిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ ,వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్, వరంగల్ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, హనుమకొండ అడిషనల్ కలెక్టర్ శ్రీ వెంకట రెడ్డి,హనుమకొండ డిఆర్ఓ శ్రీ వైవి గణేష్, కూడా అధికారులు శ్రీ అజిత్ రెడ్డి భీమ్రావులను దేవాలయ చైర్మన్ ధర్మకర్తల మండలి కార్య నిర్వహణ అధికారి శ్రీమతి రామల సునీత, భద్రకాళి శేషు అయ్యగారు, సిబ్బంది ఆహ్వాన పత్రికను అందజేసి నవరాత్రులకు విచ్చేయవలసిందిగా కోరారు.

# హైదరాబాద్ ఫోటో ఎక్స్పో ట్రేడ్ షో పోస్టర్ ఆవిష్కరణ




దామెర, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19, 20, 21 తేదీలలో హైదరాబాద్ నార్సింగ్ ఓం కన్వెన్షన్ హాల్ నందు జరుగు హైదరాబాద్ ఫోటో ఎక్స్పో ట్రేడ్ షో పోస్టర్ ను మండల ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ విడుదల చేసింది. మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫోటో గ్రాఫర్లు ఫోటోగ్రఫీలో ఇప్పుడు వస్తున్న వినూత్న టెక్నాలజీని అందిపుచ్చుకోవడానికి ఫోటోగ్రఫీలో కొత్త విషయాలను తెలుసుకోవడానికి ఇటువంటి ఎగ్జిబిషన్లు ఎంతో గానో దోహదం చేస్తాయి, ఫోటోగ్రఫీలో నూతన టెక్నాలజీతో రోజురోజుకు శరవేగంగా వస్తున్న టెక్నాలజీని, అందిపుచ్చుకొని ఈ వృత్తినే కొనసాగిస్తూ తమ కుటుంబాన్ని పోషిస్తున్న ఫోటోగ్రాఫర్స్ అందరికీ ఈ ఎగ్జిబిషన్ ద్వారా కొత్త విషయాలను కొత్త టెక్నాలజీలను తెలుసుకోవడానికి రాష్ట్ర అసోసియేషన్ నాయకత్వంలో ఏర్పాటు చేయడం చాలా శుభ పరిణామ విషయమని తెలియజేశారు..

# హోట్టహాసంగా ఎల్కతుర్తి మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడాలు ప్రారంభం

**ముఖ్యఅతిథిగా జిల్లా డీఈవో డి. వాసంతి**



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి:**
ఎల్కతుర్తి ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా సెలక్షన్స్ ఎంఈఓ ఎస్ జి ఎఫ్ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు సదువుల సత్యనారాయణ అధ్యక్షతన కార్మెల్ హైస్కూల్లో అట్టహాసంగా జరిగినవి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ డీఈవో శ్రీమతి డి. వాసంతి హాజరై పిల్లలను క్రీడా స్ఫూర్తితో మెలగాలని క్రీడలు పిల్లలకు ఎంతో ముఖ్యమని క్రీడలు ఆడడం వలన మానసిక మరియు శారీరక అభివృద్ధి జరుగునని తెలియజేశారు. సత్యనారాయణ మాట్లాడుతూ క్రీడల వలన ఎన్నో లాభాలు ఉన్నాయని ప్రతి క్రీడాకారుడు ఈ స్థితి నుండి జిల్లా రాష్ట్ర మరియు జాతీయస్థాయికి ఎదుగుతారని తెలియజేశారు. మండల కార్యదర్శి భోగి సుధాకర్ మాట్లాడుతూ. ఈ క్రీడలలో ఎల్కతుర్తి మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొంటారని ఇందులో అండర్ 14 మరియు 17 బాల బాలికలకు వాలీబాల్ ఖో ఖో మరియు కబడ్డీలో సెలక్షన్స్ నిర్వహించామని తెలియజేశారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు హనుమకొండ జిల్లా స్థాయిలో జరిగే జిల్లా పోటీలలో పాల్గొంటారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బావుపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎల్.మనోహర్ నాయక్, పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ సిసి తెరిసే, పి ఆర్ టి యు టి జి జిల్లా అధ్యక్షుడు బి, రాజేశ్వరయ్య చారి, పీడీలు టీ.రాముడు, డి.ధనలక్ష్మి, ప్రభావతి, ప్రేమ్ ప్రసాద్, స్వరూప శ్రీకాంత్, కిరణ్ రావ్, పూర్ణిమ,తిరుపతి, ఉదయ్, దివ్య పాల్గొన్నారు.




# గ్రామీణ ప్రాంతాల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి

**డిఆర్డిఎ అదనపు అధికారి బొజ్జ వెంకటేశ్వర్లు**

**హసన్‌పర్తి, సెప్టెంబర్-18(ప్రజాజ్యోతి):**
గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా కృషి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అదనపు అధికారి బొజ్జ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం హసన్‌పర్తి మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ లో గ్రామీణ మహిళలకు పారిశ్రామిక రంగంపై అవగాహన కల్పించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మహిళలు ఆర్థికంగా స్వావలంబులవుతే కుటుంబాలు, సమాజం అభివృద్ధి చెందుతాయి. వారిని పరిశ్రమల వైపు ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం" అని అన్నారు. ప్రపంచ బ్యాంకు నిధులతో కేంద్ర ప్రభుత్వం రైజింగ్ అండ్ యాక్సలరేటింగ్ ఎంఎస్ఎంఇ పెర్ఫార్మెన్స్ (ఆర్ఏఎంపి) కార్యక్రమాన్ని, తెలంగాణ పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలతో కలిసి అమలు చేస్తున్నట్లు వివరించారు. ఔత్సాహిక మహిళలకు ఒక రోజు అవగాహన సదస్సు అనంతరం 15 రోజుల శిక్షణ నిర్వహించనున్నారు.




ఇందులో పరిశ్రమ నిర్వహణ, ఉత్పత్తుల మార్కెటింగ్, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై లోతైన పాఠాలు అందించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ అదనపు అధికారి వెంకటేశ్వర్లు, డీపీఎం రాజేంద్రప్రసాద్, ఏపీఎం ప్రభాకర్, అలీఫ్ సంస్థ సభ్యురాలు కే. రమాదేవి, ప్రాజెక్టు అధికారి మహమ్మద్ ఖాసిం, ర్యాంపు కోఆర్డినేటర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యంపై టాస్క్ ఫోర్స్ దాడులు

**9.5 క్వింటాల బియ్యం పట్టివేత.**



**కమలాపూర్, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి):**
పిడిఎస్ రైస్ అక్రమంగా డంపింగ్ చేస్తున్నట్లు టాస్క్ ఫోర్స్ బృందం విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ బృందం తుమ్మల రమేష్ తండ్రి రాములు (45) కమలాపూర్ మండలం మర్రిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఇంటిపై దాడి చేసి, అతని వద్ద నుండి 9.6 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో అతను కమలాపూర్ మండల పరిసర ప్రాంతాల నుండి రైస్ కొనుగోలు చేసినట్లు వెల్లడించాడు. స్వాధీనం చేసుకున్న ఆస్తులను నిందితులతో పాటు కమలాపూర్ పోలీసులకు తదుపరి చర్య కోసం అప్పగించారు. ఈ తనిఖీలలో టాస్క్ ఫోర్స్ సిఐ కే శ్రీధర్, ఎస్సై వీరస్వామి,టాస్క్‌ఫోర్స్ బృందం తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిని లేపుకు పోయాడని తాళం వేసిన ఇల్లును ధ్వంసం

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):**



అమ్మాయిని ప్రేమించి లేపుకుపోయాడని అబ్బాయి ఇంటికి వెళ్లి ఇల్లు ధ్వంసం చేసిన సంఘటన మండలంలోని సూరారం గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల మేరకు, అదే గ్రామానికి చెందిన యాదవుల అమ్మాయి సింగర్ వేణి రమ్య 18 సంవత్సరాలు, కుర్మా కులానికి చెందిన అబ్బాయి, కోడె శ్రీశైలం ప్రేమ వివాహం చేసుకున్నాడు. అమ్మాయిని ప్రేమించి తీసుకుపోయాడని, ఆగ్రహం చెందిన అమ్మాయి తరపున బంధువులు సింగర వేణి రాజకుమార్, నితిన్, కోమల, కళ్యాణి, లచ్చులు, కుమార్, రాములు, కలిసి తాళం వేసిన ఇంటిని తలుపులు పగలగొట్టి ఇంటిలో ఉన్న ఎల్ఈడి టీవీ, కూలర్, గొడ్డలి గడ్డపారలతో ధ్వంసం చేసినారని, తమను కూడా చంపడానికి ప్రయత్నించారని, అబ్బాయి తల్లి కోడె రాధా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్ చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# చారిత్రాత్మక రుద్రేశ్వర స్వామి వేయిస్తంభాల దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ



**హనుమకొండ, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**
చారిత్రాత్మక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో రుద్రేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికలను గురువారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో స్థానిక పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు బత్తిని శ్రీనివాసరావు,ఆలయ ఈవో డి. అనిల్ కుమార్, ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ, ఉత్సవ సమితి కార్యదర్శి కోన శ్రీకర్,తాటిరెడ్డి రవీందర్ రెడ్డి, సమితి సభ్యులు పులి రజినీకాంత్, రావుల ధనుంజయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈనెల 21న బతుకమ్మ పండుగ ప్రారంభమవుతుందని, 22వ తేదీ నుండి రుద్రేశ్వరిదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఉత్సవాల సమయంలో విద్యుత్ అలంకరణ, పారిశుద్ధ్యం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు ప్రతిరోజూ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలకు ఆయురారోగ్యలు అష్టైశ్వర్యాలు కలగాలని లోకకళ్యాణార్థం తెలంగాణ రాష్ట్రమంత సుభిక్షంగా ఉండాలని ప్రతిరోజు వేద పండితుల ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహిస్తారని, ప్రత్యేక మంటపంలో రుద్రేశ్వరి దేవి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు ఏర్పాటు చేస్తారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఉత్సవాల విజయవంతం కోసం మున్సిపల్, పోలీస్, టూరిజం, సాంస్కృతిక, వైద్య శాఖలతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో సహకరించుకోవాలని తెలిపారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా సంబంధిత అధికారులకు అవసరమైన ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ మాట్లాడుతూ, ఈ నవరాత్రి రోజుల్లో రుద్రేశ్వరి దేవి చతుషష్టి ఉపచార పూజలు త్రికాలంలో నిర్వహిస్తామని తెలిపారు. సిఎంఆర్ షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమం ఉంటుందని వివరించారు. ఆలయ ఈవో అనిల్‌కుమార్ మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మంచినీటి సౌకర్యం,పారిశుద్ధ్య ఏర్పాట్లు ప్రత్యేకంగా చేపడతామని చెప్పారు.